# "కన్నె పాటలు"

శ్రీ రాయప్రోలు సుబ్బారావు గారు "కన్నె పాటలు" అని ఒక అద్భుత మయిన గేయ రచన చేసారు. అందులోని పాటలు ఒకటొకటిగా మీ ముందుకు తీసుకుని రావాలి అని ఈ చిరు ప్రయత్నం.

ఎక్కడయినా తప్పులు ఉంటే సరిదిద్ద మని కోరుతూ, ఈ పాటలు ఇక్కడ ప్రచురించటానికి అభ్యంతరాలు ఉన్నచో తప్పక తెలియచెయ్య మని విన్నప ము. ఇలా ప్రచురించటం వల్ల కలిగిన అసౌకర్యానికి క్షమాపణలతో ఈ ప్రతి ఇక్కడి నుంచి తొలగించబడుతుంది అని విన్నవించుకుంటున్నాను.

వీటి కాపీ రైటు సంగతి నాకు తెలియదు, కానీ మన తెలుగు వారందరికీ అద్భుత మయిన రచనా సౌందర్యం ఉట్టిపడుతూన్న ఈ అచ్చ తెనుగు పాటలు చేరువ అవ్వాలి అనే ఉద్దేశ్యంతో మొదలుపెట్టిన ఈ చిరు ప్రయత్నానికి మీ వంటి సహృదయుల నుంచి సహకారం ఉంటుంది అని ఆశిస్తూ

భవదీయుడు

వంశీ

# పిలుపు

రారమ్మ రారమ్మ రాగాల సౌనలార !
రండోయి రండోయి రత్నాల తౌనలార !

ఆడుతూ అంతటా అందాలు చిందగా
పాడుతూ రంగాల వేడుకలు పొంగగా

రారమ్మ రారమ్మ రాగాల సౌనలార !
రండోయి రండోయి రత్నాల తౌనలార !

పాడండి పిసినారి పసిడిబండలు కరుగ
తల్లి భారతి పదము - చల్లగా చక్కగా

ఆడండి జనమెల్ల ఆనందమున పెరుగ
చల్లగా చక్కగా - తల్లి భారతి పదము

రారమ్మ రారమ్మ రాగాల సౌనలార !
రండోయి రండోయి రత్నాల తౌనలార !

కలతలో కక్షలో కష్టాల పాలైన
లోకాలు ప్రేమతో ఏకమయి సుఖియింప

పాడండి గొంతెత్తి - బాల భాగవతంబు
పాడండి శివమెత్త - భాగ్య భారతకథను

రారమ్మ రారమ్మ రాగాల సొనలార !
రండోయి రండోయి రత్నాల తొనలార !

Keywords: SrI rAyaprOlu subbarAo gAri rachanalu, rAyaprOlu subba rAo, kanne pATalu, telugu lO pATalu, pilupu, ratnAla tonalu, rAramma, kalatalu, bhAgya bhArata katha, pasiDi banDalu, ADutU pADutU